క్లుప్తంగా

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత



స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కమిషనర్

జోగిపేట(అందోల్): పరిసరాలను శుభ్రత అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ మల్లయ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో ఆదివారం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిరుపతి, వార్డు కౌన్సిలర్ పిట్ల భాగ్యలక్ష్మితో కలిసి వార్డులో పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో స్పెషల్ డ్రైవ్‌లను నిర్వహిస్తామన్నారు. మురుగు కాల్వలు శుభ్రం చేయడంతో పాటు పిచ్చిమొక్కలను తొలగిస్తామని తెలిపారు. 1వ వార్డులో రెండు రోజులుగా మురుగు కాల్వలు, రోడ్లను శుభ్రం చేయించినట్లు వివరించాడు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్, వార్డ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ నాయకులు, వార్డు అధ్యక్షుడు సంతోష్ యాదవ్, నాగరాజ్. లక్ష్మణ్ పాల్గొన్నారు.

సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయాలి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): వచ్చే నెల 4న కొత్తగూడెంలో నిర్వహించనున్న ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాజొద్దీన్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజాగర్జన బహిరంగసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాజొద్దీన్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వరంగ సంస్థలైన రైల్వే, ఎల్ఐసీ, జాతీయ రహదారులు పౌరవిమానాల సంస్థలను ప్రైవేట్‌పరం చేశారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెంచిన పేదవాడి నడ్డి విరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బీజేపీకి ప్రజలే తగిన బుద్ధి చేబుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు సాదిక్‌అలీ, ఎండీ ముస్తఫా, పీరయ్య, మద్దికుంట రమేష్, మహబుబ్‌అలీ, ఊమర్, అజీజ్, శంకరప్ప, దుర్గయ్య, యాకుబ్‌అలీ, పూలమ్మ, బుజ్జమ్మ, అవుసలి లక్ష్మి, శంకరమ్మ, తస్లీం, నిర్మలభాయ్, దేవిభాయ్ పాల్గొన్నారు.

ఇంటర్ టాపర్‌కు సన్మానం



రఫీఉల్లాఖాన్‌ను సన్మానిస్తున్న ఢిల్లీ వసంత్

జహీరాబాద్ టౌన్: ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన విద్యార్థి రఫీఉల్లాఖాన్ ఆదివారం జీకాట్ సంస్థ ఎండీ ఢిల్లీ వసంత్ సన్మానించారు. పట్టణానికి చెందిన రఫీఉల్లాఖాన్ పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో చదువుతున్నాడు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించాడు. అదేవిధంగా రఫీఉల్లాఖాన్ తండ్రిని కూడా సన్మానించారు. ఈ సందర్భంగా వసంత్ మాట్లాడుతూ శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.

కొనసాగుతున్న మేరా లైఫ్ మేరా స్వచ్ఛ షహర్



నిరుపయోగ సామగ్రిని అందజేస్తున్న స్థానికులు

నారాయణఖేడ్: వచ్చే నెల 5న నిర్వహించనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో మేరా లైఫ్.. మేరా షహర్‌ను ఆదివారం మున్సిపాలిటీలో ప్రారంభించారు. రెడ్యూస్, రీసైక్లింగ్, రీయూజ్ (ఆర్ఆర్ఆర్) కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు కేంద్రం ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న శానిటరీ అధికారి శ్రీనివాస్‌కు నిరుపయోగంగా ఉన్న దుస్తులు, బూట్లు, చెప్పులు, టోపీలు, పరుపులు, బెడ్‌షీట్లు, దుప్పట్లు, పుస్తకాలు, బ్యాగులు, పిల్లలు ఆడుకునే ఆటవస్తువులు, బొమ్మలు, ఇనుప కుర్చీలు, టేబుళ్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అందజేశారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

- శరవేగంగా కొనసాగుతున్న పనులు
- ఎమ్మెల్యే చొరవతో రోడ్ల అభివృద్ధి
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



కొనసాగుతున్న గుమ్మడిదల-కానుకుంట డబుల్ రోడ్డు పనులు

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామీణ రోడ్లకు కొత్తరూపు సంతరించుకుంటోంది. జిన్నారం, గుమ్మడిదల మండలాల్లో రోడ్ల విస్తీర్ణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. చిన్నకంజర్ల నుంచి శివానగర్, రాళ్లకత్వ మీదుగా సోలక్‌పల్లి వరకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారు. అదేవిధంగా గుమ్మడిదల నుంచి కానుకుంట మీదుగా ఉన్న రోడ్డు సింగిల్ కావటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా చేపడుతుండటంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్ల నిర్మాణ వివరాలు

- చిన్నకంజర్ల నుంచి శివానగర్ మీదుగా సోలక్‌పల్లి వరకు నిర్మించను రోడ్డుకు రూ.1.70లక్షల నిధులు మంజూరు కాగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో సొంత నిధులతో పాటు సీఎస్ఆర్ నిధులతో రూ.10కోట్లతో చేపడుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.
- లక్ష్మీపతిగూడెం చౌరస్తా నుంచి నల్తూర్ మీదుగా కిష్టాయిపల్లి వరకు రూ.1.05లక్షలతో రీబీటీ పనులు పూర్తి అయ్యాయి
- ఇంద్రేశం నుంచి కొడకంచి వరకు రూ. 80లక్షలతో చేపట్టిన రీబీటీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి
- గుమ్మడిదల నుంచి కానుకుంట వరకు రీబీటీ ఏర్పాటుకు రూ.కోటి నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పనులను వేగంగా చేపడుతున్నారు.
- సుల్తాన్‌పూర్ అవుటర్ రింగురోడ్డు నుంచి మాదారం మీదుగా కొడకంచి వరకు రూ.3.50కోట్లతో డబుల్ రోడ్డునిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

నిధులు కేటాయిస్తాం



గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. మరిన్ని రోడ్లు ఏర్పాటు చేసేందుకు నిధులు కేటాయిస్తాం. పనులు త్వరలోనే పూర్తయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అత్యవసరం ఉన్న చోట తన సొంత నిధులతో పాటు సీఎస్ఆర్ నిధులను కేటాయిస్తున్నాం.

– మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే, పటాన్‌చెరు

ఎమ్మెల్యే సహకారంతోనే..



ఎమ్మెల్యే సహకారంతో మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి. రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు కేటాయించటం సంతోషంగా ఉంది. ఎమ్మెల్యే సొంత నిధులు వెచ్చించి శివానగర్‌తో పాటు కానుకుంట రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తీర్ణించే విధంగా చర్యలు తీసుకోవటం శుభపరిణామం.

– ప్రభాకర్, జెడ్పీ వైస్‌చైర్మన్

ఆలయాల అభివృద్ధికి కృషి



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి రూ.10లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు లచ్చిరాంనాయక్, బాలజీ, పావని, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మాల్లారెడ్డి, తెల్లాపూర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు దేవేందర్‌యాదవ్, తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ పాల్గొన్నారు.

ఉస్మాన్‌నగర్ వార్డులో..

నూతనంగా మంజూరైన కొల్లూర్ పోలీస్‌స్టేషన్‌ను తాత్కాలికంగా ఉస్మాన్‌నగర్‌లోని వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉస్మాన్‌నగర్ వార్డు కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా మంజూరైన కొల్లూర్ పోలీస్‌స్టేషన్‌కు నూతన భవనం నిర్మించేవరకు తాత్కాలికంగా ఉస్మాన్‌నగర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో..

పటాన్‌చెరు: నియోజకవర్గం పరిధిలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీ సమీపంలో నూతనంగా నిర్మించిన మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



కొడిపల్లి(నర్సాపూర్): నల్లపోచమ్మను దర్శించుకుంటున్న సునీతారెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం చిలప్‌చెడ్ మండలంలోని చిట్కుల్ శివారులో మంజీరా తీరాన వెలసిన శ్రీ చాముండేశ్వరీ అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం భక్తులు అమ్మవారికి ప్రదక్షిణలు చేసి, ఒడిబియ్యం పోశారు.

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్లపోచమ్మదేవిని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి ఆదివారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సునీతారెడ్డి నల్లపోచమ్మ ఆలయానికి రావడంతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలకగా, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయంలో భక్తుల రద్దీ..

ఆదివారం వివిధ జిల్లాల నుంచి ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు శివ్వప్ప, రాజేష్ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. దీంతోపాటు ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు మంచినీరు, వసతితో పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది పర్యవేక్షించారు.

రామాలయంలో..

పెద్దశంకరంపేట(మెదక్): పేటలో పురాతన రామాలయం పునర్నిర్మాణ పనుల్లో భాగంగా బాలాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఆదివారం రెండో రోజు ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక హోమం అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు, ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మురళిపంతులు, కందుకూరి రవీందర్, ఆర్ఎస్.సంతోశ్, రామచంద్రాచారి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జిగా యాదయ్య

సదాశివపేట(సంగారెడ్డి): సంగారెడ్డి నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జిగా దోడ్ల యాదయ్యను ఆదివారం ఆ పార్టీ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, నియమించారు. తన నియమాకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు నటరాజ్, జిల్లా కోఆర్డినేటర్‌లు నిరడి జగదీశ్వర్, దప్పు ప్రేమ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి బాలయ్య, జిల్లా కోశాధికారి జనార్దన్, జిల్లా మహిళా కన్వీనర్ పల్లవి, జిల్లా కార్యదర్శులు దావీదు, శ్రీధర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

◆ నేడు కంకోల్‌లో ఆత్మీయ సమ్మేళనం

మునిపల్లి(అందోల్): ఈ నెల 22వ తేదీన అందోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలలోపు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

◆ భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్‌లో ఆదివారం పట్టణంలోని బాగారెడ్డి స్టేడియం, సుభాష్‌గంజ్‌లో నగర సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భజనలు చేసుకుంటూ పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త అల్లాడి వీరేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, డాక్టర్ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ రైతులు అప్రమత్తంగా ఉండాలి

నారాయణఖేడ్: రైతులు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వెంకట్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ధాన్యంతో పాటు వివిధ పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోగా వాటికి సంబంధించిన డబ్బులు వారివారి ఖాతాల్లో జమయ్యే సమయం కావడంతో ఎవరికైనా ఫోన్‌చేసి ఓటీపీ అడిగితే చెప్పవద్దని సూచించారు.

◆ ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

పటాన్‌చెరు టౌన్: డివిజన్ పరిధిలో నాళాలు, కుంటలు, కట్టు కాలువలను కొంతమంది కబ్జాలు చేస్తున్నారని కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని సీతారామపురం కాలనీలో బఫర్‌జోన్‌లో నిబంధన విరుద్ధంగా ప్రహరీ నిర్మాణాలు చేపట్టారన్నారు. రోడ్ల స్థలాలు ఆక్రమణకు గురైనా అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి భూకబ్జాదారులను గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.

◆ బీజేపీ కార్యకర్తకు పరామర్శ

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు మండలం ఇంద్రేశం గ్రామ పరిధిలోని సాయికాలనీకి చెందిన బీజేపీ కార్యకర్త ప్రశాంత్ పెయింటింగ్ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల ఇంద్రేశం సాయిప్రియ కాలనీ సమీపంలోని ఓ ఇంటి వద్ద పెయింటింగ్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్‌గౌడ్ ఆదివారం ప్రశాంత్ నివాసానికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు నరేందర్‌గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు జోగు ధన్‌రాజ్, యస్ఆర్‌కే యువసేన సభ్యులు శకిల్, దుర్గాసాయి, ప్రవీణ్, ప్రభు పాల్గొన్నారు.

◆ షాపింగ్‌మాల్ ప్రారంభం

జహీరాబాద్ టౌన్: బీదర్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఓ షాపింగ్ మాల్‌ను జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జహీరాబాద్‌కు చెందిన వ్యాపారులు బీదర్ పట్టణంలో వస్త్ర వ్యాపారం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, డీసీఎంఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ శివకుమార్, మైనార్టీ కమిషన్ సభ్యులు తన్వీర్, బీఆర్ఎస్ నాయకులు నామ రవికిరణ్, అత్నూర్ రఫీ, నర్సింహ్మారెడ్డి పాల్గొన్నారు.

◆ శుభకార్యానికి మాజీ డిప్యూటీ సీఎం హాజరు

రాయికోడ్(అందోల్): మండలంలోని శంశోద్దీన్‌పూర్ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు కుటుంబంలో జరిగిన శుభకార్యానికి మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. నర్సింలు సోదరుడి కుమారుల పుట్టుపంచల వేడుకలో పాల్గొని అక్షింతలు వేసి చిన్నారులను ఆశీర్వదించారు. అంతకుముందు పార్టీ నాయకులు దామోదరకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అంజయ్య, సుభాష్ పాటిల్, సర్పంచ్ కేదారినాథ్‌పాటిల్, మాజీ సర్పంచ్ నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మేకల సంత తనిఖీ



మేకల సంతను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

జోగిపేట(అందోల్): ఆందోల్-జోగిపేట పురపాలక సంఘం పరిధిలో నిర్వహిస్తున్న మేకల సంతను ఆదివారం మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కమిషనర్ తిరుపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మేకల సంతకు క్రయ, విక్రయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాళ్లకు తాగునీరు, నీడ కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. వచ్చే ఆదివారం నుంచి పశువుల సంత ప్రారంభించాలని సిబ్బందికి సూచించారు. కమిషనర్ తిరుపతి వచ్చే ఆదివారం నుంచి పశువుల సంత నిర్వహించనున్నందునా స్థలాన్ని చదును చేయించారు.

నూతన అధ్యక్ష, కార్యవర్గ సభ్యుల ఎన్నిక

సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేట పట్టణ గౌడ సామాజికవర్గం, యువకుల సమక్షంలో కౌండిన్య సహకార సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని గౌడ ఫంక్షన్‌హాల్‌లో గౌడ సామాజికవర్గం, యువకుల సమావేశం నిర్వహించారు. అనంతరం సంఘం అధ్యక్షులుగా బుదేరా పెద్దనర్సింలుగౌడ్, ఉపాధ్యక్షులుగా కనిగిరి ధనుంజయ్‌గౌడ్, నల్ల కాశిగౌడ్, ఎర్ర ప్రవీణ్‌గౌడ్, కోవూరి నాగరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి కోవూరి రఘుగౌడ్, సంయుక్త కార్యదర్శులుగా కోవూరి సత్యనారాయణగౌడ్, తాటిపల్లి రాఘవేందర్‌గౌడ్, ఎర్రపాల నేత్రగౌడ్, మద్దికుంట రాకేష్‌గౌడ్, కోశాధికారిగా నాగులపల్లి రఘుగౌడ్, ఉపకోశాధికారి కోవూరి శ్రీనివాస్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా నల్ల రఘుగౌడ్, బుదేర గోవింద్‌గౌడ్, కోవూరి రవికిరణ్‌గౌడ్, గొండ్ల రమేష్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆలయ నిర్మాణానికి సహకారం



పూజలు చేస్తున్న చంద్రారెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): బసవేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి పూర్తి సహకారాన్ని అందిస్తున్నామని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి తెలిపారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న బసవేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ పనులను ఆదివారం చంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటయ్య, నర్సింహ్మ, సత్తయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

ఝరాసంగం(జహీరాబాద్): తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ చేపట్టిన వివోఏల సమ్మె కొనసాగుతోంది. ఆదివారం మండల కేంద్రమైన ఝరాసంగంలో ఐకేపీ కార్యాలయం ఆవరణలో వీఓఏలు నిరసన వ్యక్తం చేశారు.



జహీరాబాద్ టౌన్: రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



సంగారెడ్డి మున్సిపాలిటీలో..

రాజీవ్‌గాంధీకి నివాళి



జిన్నారంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

జహీరాబాద్ టౌన్: భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ వర్ధంతిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టీపీసీసీ నాయకులు నరోత్తం ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి మున్సిపాలిటీ: రాజీవ్ గాంధీ వర్ధంతిని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మాజీ గ్రంథాలయ చైర్మన్ టోపాజి అనంత కిషన్, నాయకులు కూన సంతోష్, బుచ్చిరాములు, నాగరాజ్, జార్జ్, యాదగిరి, కసిని రాజు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): దివంగత రాజీవ్‌గాంధీ వర్ధంతిని జిన్నారం గుమ్మడిదల మండలాల్లో ఆదివారం నిర్వహించారు. జిన్నారం మండలంలోని బొల్లారంలో కాంగ్రెస్ నాయకులు బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. గుమ్మడిదలలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సింగ్‌రావు, జిన్నారం ఎంపీపీ రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు.



ఝరాసంగంలో..

ఝరాసంగం(జహీరాబాద్): మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝరాసంగం ప్రధాన చౌరస్తాలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పెంటయ్య, సంగన్న ముదిరాజ్, అష్రఫ్‌అలీ, అన్సార్, మున్నా, సుధాకర్‌రెడ్డి, అమత్, నవాజ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, అనిల్, గోపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నగేష్ పాల్గొన్నారు.

పటాన్‌చెరు టౌన్: రాజీవ్‌గాంధీ వర్ధంతి పురస్కరించుకొని పటాన్‌చెరు బస్టాండ్ సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు కిషన్, రమేశ్, వడ్డె గోపాల్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

బీమా చెక్కుల పంపిణీ

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కన్నెబోయిన షేఖులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మృతుడి భార్య పోచమ్మకు, అలాగే మరొక బాధితురాలికి పార్టీ బీమా చెక్కులను అందజేశారు. పార్టీ నాయకుడు చలం యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

ఐక్యమత్యంగా ముందుకు వెళ్లాలి



మాట్లాడుతున్న అశోక్‌గౌడ్

శివ్వంపేట(నర్సాపూర్): గౌడ కులస్తులు ఐక్యంగా ఉంటూ ముందుకు వెళ్లాలని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు అశోక్‌గౌడ్ అన్నారు. ఆదివారం శివ్వంపేట మండల గౌడ సంఘం సమావేశం మండలాధ్యక్షుడు రమణగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అశోక్‌గౌడ్ మాట్లాడుతూ.. రాజకీయలకు అతీతంగా గౌడ సమస్యల పరిష్కారం కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాల్లో రాణిస్తేనే చట్టబద్ధంగా రావాల్సిన హక్కులను సాధించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గౌడ కులస్తులు పాల్గొన్నారు.

నూతన మండల కమిటీ

మండల గౌడ సంఘం నూతన కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొడకంచి రవిగౌడ్, ఉపాధ్యాక్షుడిగా రాంచెంద్రంగౌడ్, శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా సురేశ్‌గౌడ్, కార్యదర్శులుగా మోహన్‌గౌడ్, విజయ్‌గౌడ్, అధికార ప్రతినిధులుగా హరిశంకర్‌గౌడ్, ప్రశాంత్‌గౌడ్‌తో పాటు పలువురు ఎంపిక చేపట్టారు.